# నియోజకవర్గ అభివృద్ధే నిరంజన్‌రెడ్డి ధ్యేయం

- అభివృద్ధి చేసిన నాయకుడికి మరోసారి అవకాశం ఇవ్వండి
- ఇంటింటి ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి

ఖిల్లాఘణపురం, నవంబర్ 26 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే నాయకుడు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అని రానున్న ఎన్నికల్లో ఆయనకు మరోసారి ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని సల్కలాపూర్ గ్రామంలో ఆదివారం ఆమె మండల, గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు డప్పు వాయిద్యాలతో, మహిళలు బొడ్డెమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో బీడుభారిన భూములను కృష్ణానీటితో తడిపి వ్యవసాయ రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సాగునీరు లేక పంటలు పం డక గ్రామాలను వదిలి ముంబై , హైదరాబాద్, దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసలు వెళ్లిన ప్రాంతంగా ఉండేదని కానీ మంత్రి నిరంజన్‌రెడ్డికి కృషితో ప్రస్తుతం గ్రామాలకు తిరిగి వలసలు వచ్చి సేద్యం చేసుకుంటున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపారని, మరింత అభివృద్ధిని చేయాల్సి ఉందని అందుకు ప్రతిఒక్కరూ మంత్రి నిరంజన్ రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. అభివృద్ధి చేసిన నాయకుడికి మరోసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహి ళలు తదితరులు పాల్గొన్నారు.




ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న సింగిరెడ్డి వాసంతి

### మంత్రికి మరోసారి అవకాశం ఇవ్వాలి

వనపర్తి టౌన్, నవంబర్ 26 : రానున్న ఎన్నికల్లో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని మంత్రి కూతురు తేజశ్విని ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా కేంద్రంలోని 5వ వా ర్డు వైశ్య తండాలో ఆదివారం ఇం టింటి ప్రచారం నిర్వహించారు. వైశ్య తండాకు సరియైన రోడ్డు మా ర్గం లేక చాలా ఇబ్బందులకు గురయ్యారని మం త్రి నిరంజన్ రెడ్డి రోడ్డు మార్గానికి శాశ్వత పరిష్కారం చూపించారని గుర్తుచేశారు. ఈనెల 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శాంతి రమేశ్, గిరిజన సంఘం అధ్యక్షుడు రాజునాయక్, గోపాల్‌నాయక్, మన్నెం, గోవింద్, రవీందర్ ఉన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

గోపాల్‌పేట, నవంబర్ 26 : కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధిలో ముందు వరసలో ఉంచిన నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఈదమ్మగడ్డలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకా లు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాల ను గ్రామస్తులకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, ఉపసర్పంచు శివ, కోఆపన్ సభ్యులు ఎండీ మతీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గాజుల కోదండం, గ్రామ అధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.






వైశ్యతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కూతురు తేజశ్విని



గోపాల్ పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నియోజక వర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి



సల్కలాపూర్‌లో సింగిరెడ్డి వాసంతికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

## బీజేపీ ఓటమే లక్ష్యంగానే పనిచేయాలి

వనపర్తి టౌన్, నవంబర్ 26 : నియోజకవర్గంలో బీజేపీ మతతత్వ పార్టీని ఓడించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గ సీపీఎం అనుబంధ సంఘాల విస్తృత కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియో జకవర్గంలో బీజేపీకి వేసే ఓటును తగ్గించేవిధంగానే కార్యకర్తలు పనిచేసి మతతత్వ పార్టీని ఓడించాలన్నారు. రాష్ట్రంలో 20 ఎమ్మెల్యే స్థానాలు గెలిచినా బీజేపీ ప్రభుత్వం అధికారం రావడం ఖాయమని ప్రధాని మోదీ, అమిత్‌షా మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులా ంటిదని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులందరూ దీనిని ఖండించి ఓటు ద్వారా బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం లౌకిక పార్టీలకు ఓటు వే యాలని తీర్మానించారు. సమావేశంలో సీపీఎం నాయకులు పుట్ట ఆంజనే యులు, బాలయ్య, కురుమయ్య, పరమేశ్వరాచారి, మధన్, ఉమా, రాజు, ఖాజా, రాములు, భాస్కర్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.




జిల్లాకేంద్రంలో విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

## అర్హతపరీక్షవి జయవంతం

వనపర్తి టౌన్, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పరావస్తు క్రియేటివ్, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆ ధ్వర్యంలో ఎస్ఎస్సీ జీడీ, ఆర్పీఎఫ్ ఉద్యోగాల శిక్షణ ఎంపిక పరీక్షను నిర్వహించారు. ఈ ఎంపిక పరీక్షను ఉమ్మడి పాలమూరు జిల్లావ్యాప్తంగా నిర్వహించగా ఈ పరీక్షకు 400 విద్యార్థులు హాజరైనట్లు ఫౌండేషన్ సమన్వయకర్త కౌసల్య, రాహుల్‌చంద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో మెళకువలతో పాటు అర్హత పరీక్షకు కావాల్సిన కోచింగ్, ఉచిత భోజన వసతిని కల్పించేందుకు ఎంపిక పరీక్ష నిర్వ హిస్తున్నామన్నారు. గతంలో ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ ఇచ్చి 60మంది ఎస్సైలు, 300మంది కానిస్టేబుల్స్‌ను తీర్చిదిద్దామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకులు షణ్ముఖం, యశోధ, తిరుమలేశ్, విజయ్ భాను, వెంకటేశ్, శ్రీనివాస్, మల్లేశ్, సుబ్రమణ్యం, భాస్కర్ ఉన్నారు.



ఎంపిక పరీక్షకు హాజరైన విద్యార్థులు